# <u>పత్రికా ప్రకటన</u>

తేది.19.01.2018.

## <u>270 కిలోల గంజాయిని పట్టుకున్న విజయవాడ నగర పోలీసులు</u>

విశాఖపట్నం జిల్లా ఏజన్సీ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని హైదరాబాద్‌కు కారులో అక్రమంగా తరలిస్తున్న 270 కిలోల గంజాయిని ది.18.01.2018న విజయవాడ పటమట పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడంతో పాటు, గంజాయి రవాణా చేస్తున్న సిందేరి సిమోన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ మధ్య కాలంలో గంజాయి అక్రమ రవాణాపై దృష్టిసారించిన విజయవాడ పోలీసులు ముఖ్యమైన కమీషనరేట్ పరిధిలో నిఘా ఏర్పాటు చేయడం ద్వారా వివిధ ప్రాంతాల నుండి నగరం మీదుగా రవాణా చేస్తున్న గంజాయిని పెద్ద మొత్తంలో పట్టుకుని, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే గంజాయి రవాణా గురించి పటమట పోలీసులకు అందించిన పక్కా సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసి ది.18.01.2018న సాయంత్రం 4 గంటల సమయంలో రామవరప్పాడు శుభం కళ్యాణమండపం వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టడం జరిగింది. అదే సమయంలో అనుమాన్పాదంగా ఆ మార్గంలో వెళుతున్న స్కోడా కారును (ఏపి 16 బిడి 9567) ఆపి తనిఖీ నిర్వహించగా కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. అనంతరం కారులో పారిపోయే ప్రయత్నం చేసిన మరో వ్యక్తి చింతపల్లి మండలం రాళ్ళగడ్డ గ్రామానికి చెందిన సిందేరి సిమోన్‌ను అదుపులోకి తీసుకుని, కారును క్షుణ్ణంగా తనిఖీ చేసి, 135 ప్యాకెట్‌లలో సర్ధిన సుమారు 270 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పట్టుబడిన సిమోన్‌ను విచారించగా విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామానికి చెందిన కన్నూరి శ్రీరామచంద్రమూర్తి అలియాస్ రాము అనే వ్యక్తి గత కొంత కాలంగా గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు, అతని వద్ద సిమోన్ మరియు కొర్రా చంటిబాబు అనే వ్యక్తులు కూలిపనులు చేస్తున్నట్లు వెల్లడైంది.

--xx--